## 336 వ అధ్యాయం

## ٣٣٦ - بَابُ تَحْرِيمِ صَوْمِ الْمَرْأَةِ تَطَوُّعاً وَزَوْجُهَا حَاضِرٌ إلاَّ بِإِذْنِهِ

## భర్త ఇంట్లో ఉన్నప్పుడు అతని అనుమతి లేకుండా స్త్రీ నఫిల్ ఉపవాసాలు పాటించటం నిషిద్ధం

١٧٥٢ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَا يَحِلُّ لِلمَرْأَةِ أَنْ تَصُومَ وَزَوْجُهَا شَاهِدٌ إلَّا بإذْنِهِ، وَلا تَأذَنَ في بَيْتِهِ إلَّا بإذْنِهِ» متفقٌ عليه.

1752. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: భర్త సమక్షంలో అతని అనుమతి లేకుండా స్త్రీ (నఫిల్) ఉపవాసాలు పాటించరాదు. అలాగే అతని అనుమతి లేకుండా అతని ఇంట్లోకి ఇతరుల్ని అనుమతించరాదు. *(బుఖారీ-ముస్లిం)*

*(సహీహ్ బుఖారీలోని నికాహ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జకాత్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

పై హదీసులో ఉపవాసాలంటే నఫిల్ ఉపవాసాలని భావం. అలాగే నఫిల్ నమాజులు, ఖుర్ఆన్ పారాయణం మొదలగునవన్నీ కూడా ఈ హదీసు భావ పరిధి క్రిందికి వస్తాయి. వీటిని భర్త సమక్షంలో అతని అనుమతి లేనిదే పాటించరాదు. భర్తకు ఇష్టంలేని తన బంధువులను సయితం స్త్రీ ఇంట్లోకి అనుమతించరాదు.